# సురవరం ప్రతాపరెడ్డి
# తెలుగు విశ్వవిద్యాలయం

## విద్యాత్మక సమాచార సంపుటి : 2025-26

## SURAVARAM PRATAPAREDDY
## TELUGU UNIVERSITY

## P R O S P E C T U S: 2025 – 26


**సాయినగర్ రోడ్, బాచుపల్లి, మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా-500 118**

ఫోన్స్ : 040-23059832, 23059838

E-Mail:info@teluguuniversity.ac.in

www.teluguuniversity.ac.in

# 2025-26 విద్యాత్మక కాల పట్టిక (ACADEMIC CALENDAR)

| | | |
|---|---|---|
| 1. | Re-Opening of all Schools & Centres | 16.06.2025 |
| 2. | Commencement of Classes for 3, 5, 7 Semester | 01.07.2025 |
| 3. | Last Date for payment of Tuition fee for M.A./M.P.A., B.F.A. courses/ Evening Courses (II, III & IV Years) | 25.07.2025 |
| 4. | Admission Process (To be completed) | 31.07.2025 |
| 5. | Commencement of Classes for Fresh batch (First Semester/Year) | 01.08.2025 |
| 6. | Dussehra Holidays | 02.10.2025to 14.10.2025 |
| 7. | I, III, V & VII Semester Exams | 03.12.2025 Onwards |
| 8. | II, IV, VI & VIII Semester Commencement of Classes | 15.12.2025 |
| 9. | Sankranthi Holidays | 09.01.2026 to 17.01.2026 |
| 10. | II, IV, VI & VIII Semester Exams | 20.04.2026 Onwards |
| 11. | Summer vacation | 01.05.2026 onwards |

# 1. పరిచయం

భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుతో రాష్ట్ర ప్రభుత్వాలు ప్రాదేశిక భాషల అభివృద్ధిపట్ల దృష్టి సారించాయి. 1985 డిశంబర్ 2న దేశంలోనే రెండవ భాషా విశ్వవిద్యాలయంగా తెలుగు విశ్వవిద్యాలయ స్థాపన జరిగింది. బోధన, పరిశోధన, ప్రచురణ, విస్తరణసేవ వంటి కార్యక్రమాల ద్వారా తెలుగు భాషని, సాహిత్యాన్ని, సంస్కృతిని, చరిత్రని పరిరక్షించుకోవడం, అభివృద్ధిపరచుకోవడం, వ్యాపింపచేయడం లక్ష్యంగా ఈ విశ్వవిద్యాలయం ఏర్పడింది. తెలుగు భాష, సాహిత్యం, చరిత్ర, సంస్కృతి రంగాల్లో విశ్వవిద్యాలయం ఉన్నతస్థాయి పరిశోధన కేంద్రంగా పనిచేయడం, తెలుగును ఆధునిక విజ్ఞాన భాషగాను, బోధన భాషగానూ అభివృద్ధిపరచడం వంటివి ఈ విశ్వవిద్యాలయం ఏర్పరచుకున్న కొన్ని ముఖ్యలక్ష్యాలు. 2023–24 విద్యా సంవత్సరం నుండి P.G., U.G. and Certificates లో మరికొన్ని కొత్త ప్రోగ్రాంలను ప్రవేశ పెట్టడం జరిగింది. ఈ విశ్వవిద్యాలయం సర్టిఫికెట్, డిప్లొమా, పిజీ డిప్లొమా, గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్, రీసెర్చ్ ప్రోగ్రాంలను అందిస్తున్నది.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయాన్ని Gazette No.14, తేది:14.04.2025 ద్వారా సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయంగా పేరు మార్చడమైనది.

సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయంలోని రెగ్యులర్ ప్రోగ్రాంలను బాచుపల్లి ప్రాంగణంలోనే తరగతులు నిర్వహించడం జరుగుతుంది. రెగ్యులర్ ప్రోగ్రాంలకు హాస్టల్ వసతి బాచుపల్లి ప్రాంగణంలో ఏర్పాటు చేయడం జరుగుతుంది. బ్యాచులర్ ఆఫ్ డిజైన్ ప్రోగ్రాంలు నాంపల్లి ప్రాంగణంలోనే నిర్వహించడం జరుగుతుంది.

నేషనల్ అసెస్‌మెంట్ అండ్ అక్రిడిటేషన్ కౌన్సిల్ సభ్యుల సూచనల మేరకు ప్రపంచవ్యాప్తంగా ప్రస్తుత విద్యావిధానంలో ఉన్న 'ఛాయిస్ బేస్డ్ క్రెడిట్ సిస్టమ్' (సిబిసిఎస్) ను సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం అమలుపరుస్తున్నది. ఈ విధానంలో తనకు అభిరుచి ఉన్న, తన అభివృద్ధికి తోడ్పడతాయనుకునే ప్రోగ్రాంలను ఎంచుకునే స్వేచ్ఛ విద్యార్థికి ఉంటుంది. విద్యార్థి తను చేరిన సబ్జక్టులోని ప్రోగ్రాంలనే కాకుండా ఇతర శాఖలవారు అందిస్తున్న సబ్జెక్టులలోని ప్రోగ్రాంలను కూడా పరిమిత సంఖ్యలో చేసే అవకాశం సిబిసిఎస్ లో ఉంటుంది. ఈ పద్ధతిలో విద్యార్థి చేసిన ప్రోగ్రాంలకు ప్రపంచంలోని ఇతర విశ్వవిద్యాలయాల్లో గుర్తింపు పెరుగుతుంది.

విశ్వవిద్యాలయ పరిపాలనలో పారదర్శకతను పెంచడంకోసం అలాగే పనులను సులువుగా, శీఘ్రంగా చేయడంకోసం ముఖ్యవిభాగాలైన ఆర్థిక, పరిపాలన, విద్యాత్మక, పరీక్షలు, దూరవిద్య వంటి వాటిని ఈ విద్యాసంవత్సరంలో పూర్తిస్థాయిలో కంప్యూటరైజేషన్ చేసే దిశగా విశ్వవిద్యాలయం చర్యలు చేపట్టింది.

విశ్వవిద్యాలయంలో రెగ్యులర్, సాయంకాలం ప్రోగ్రాంలు, దూరవిద్య ప్రోగ్రాంలు ఉన్నాయి. తెలుగు భాష, సాహిత్యం, చరిత్ర, సంస్కృతి, కళల పట్ల ఆసక్తితో 2025-26 విద్యా సంవత్సరంలో వివిధ ప్రోగ్రాంలలో చేరదలచుకున్న విద్యార్థులకు విశ్వవిద్యాలయం స్వాగతం పలుకుతోంది.

తెలుగు విశ్వవిద్యాలయం రెండు తెలుగు రాష్ట్రాలలోని 14 ప్రభుత్వ సంగీత, నృత్య కళాశాలలు / పాఠశాలలు నిర్వహించే ప్రోగ్రాంల పరీక్షలను నిర్వహిస్తుంది. 2023-24 విద్యా సంవత్సరం నుండి ప్రైవేట్ కళాశాలలు/ పాఠశాలలు/ సంస్థలు నిర్వహించే ప్రోగ్రాంలకు (కోర్సులు) అఫిలియేషన్ ఇచ్చే విషయంలో క్రియాశీలకమైన చర్యలు చేపట్టడం జరుగుతుంది.

# 2. విశ్వవిద్యాలయ లక్ష్యాలు

సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం తెలుగు భాష, సాహిత్యం, చరిత్ర, సంస్కృతి, కళలు వంటి అంశాల సర్వతోముఖాభివృద్ధికోసం కింది లక్ష్యాలను ఏర్పరచుకొని వాటి సాధనకు నిరంతరం కృషి సల్పుతున్నది.

1. తెలుగు భాష , సాహిత్యం, చరిత్ర, సంస్కృతి రంగాల్లో విశ్వవిద్యాలయం ఉన్నత స్థాయి పరిశోధన కేంద్రంగా పనిచేయడం

2. తెలుగు భాషా సాహిత్య చరిత్ర , సంస్కృతులనూ, అందుకు సంబంధించిన విషయాలనూ అధ్యయనం చేయదలచిన భారతదేశంలోని వారికి, విదేశాల్లోని వారికి శిక్షణ ఇవ్వడం

3. కళలు, సంస్కృతి, సంగీతం, నాటకం, చిత్రలేఖనం, శిల్పకళ, జానపద విజ్ఞానం , జానపద కళలు, జ్యోతిషం, పురావస్తు శాస్త్రం , సాహిత్యం, వ్యాకరణం, భాషా శాస్త్రం , చరిత్ర, మతం, వేదాంతం, వైద్యం, ఇంజనీరింగు, విజ్ఞాన శాస్త్రాలు, హస్తకళలు మొదలైన వాటిల్లో ఉన్నత అధ్యయనానికీ , పరిశోధనకూ వీలు కల్పించడం

4. విశ్వవిద్యాలయ లక్ష్యాలకు అనుగుణమైన అవసరాల ప్రకారం తెలుగు పుస్తకాలను ఇతర భాషల్లోకి అనువదించడం, ఇతర భాషల్లోని పుస్తకాలను తెలుగులోకి అనువదించడం

5. తెలుగుభాషకు, సంస్కృతికి, చరిత్రకు సంబంధించిన శిలాశాసనాలను అన్వేషించడం , వాటిని సంకలనం చేయడం, పరిశోధన ఆధారంగా వెల్లడైన అంశాలతో వాటిని ప్రచురించడం

6. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లలో తెలుగు మాట్లాడేవారు , ఇతర రాష్ట్రాల్లో , విదేశాల్లో నివసిస్తూ తెలుగు మాట్లాడేవారు, పరిశ్రమలు, ఇతర వృత్తులకు సంబంధించి ఉపయోగించే తెలుగు మాటలు , నుడికారం, వ్యావహారిక పదజాలం, కొత్తగా ఎప్పటికప్పుడు రూపొందే పదాలను సంకలనం చేయడం, ప్రచురించడం

7. ఆధునిక అవసరాలకు అనుగుణంగా ప్రాచీన తెలుగు సాహిత్యంపై పరిశోధనలకు వీలు కల్పించడం

8. తెలుగును ఆధునిక విజ్ఞాన భాషగానూ , బోధన భాషగానూ అభివృద్ధి పరచడం. భాషాభివృద్ధి గురించిన పరిశోధనకు సదుపాయాలు కలుగచేయడం, కార్యవిధానాలను నిర్ణయించడం, అందుకు తగిన పద్ధతులను రూపొందించడం.

# 3. ఛాయిస్ బేస్‌డ్ క్రెడిట్ సిస్టమ్

దేశంలోని విశ్వవిద్యాలయాలను, కళాశాలలను మదింపుచేసే నేషనల్ అసెస్‌మెంట్ అండ్ అక్రెడిటేషన్ కౌన్సిల్ సూచనలమేరకు సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం బి.ఎఫ్.ఎ., బి.డిజైన్, ఎం.ఎఫ్.ఎ., ఎం.ఎ., ఎం.పి.ఎ., ఎం.ఎ.సి.జె. ప్రోగ్రామ్‌లలో ఛాయిస్ బేస్‌డ్ క్రెడిట్ సిస్టమ్‌ను అమలు పరుస్తున్నది. ఈ విద్యాసంవత్సరంలో ఛాయిస్ బేస్‌డ్ క్రెడిట్ సిస్టమ్‌ను పూర్తి స్థాయిలో కాకుండా అందులోని మౌలిక అంశాలను తీసుకొని ఆయా ప్రోగ్రామ్‌ల సిలబస్‌లను రూపొందించడం జరిగింది.

ఈ విధానం ద్వారా తనకు ఆసక్తి, అభిరుచి ఉన్న ప్రోగ్రాంలను, తన అభివృద్ధికి అవకాశం ఉంటుందని భావించే కోర్సులను ఎంపిక చేసుకొనే స్వేచ్ఛ విద్యార్థికి కల్పించడం జరుగుతుంది. విద్యార్థి తను చేరిన సబ్జక్టునుంచి మాత్రమే కాకుండా విశ్వవిద్యాలయంలోని ఇతర శాఖలు అందించే సబ్జక్టులనుంచి కూడా కొన్ని కోర్సులను ఎంచుకొని చేయవచ్చు.

2014–15 విద్యాసంవత్సరం నుండి సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం నిర్వహించే ఎం.ఎ., ఎం.పి.ఎ., ప్రోగ్రామ్‌లలో ప్రవేశపెట్టిన ఛాయిస్ బేస్‌డ్ క్రెడిట్ సిస్టమ్ కింది విధంగా ఉంటుంది.

1. ప్రతి సెమిస్టర్‌లో విద్యార్థి అభ్యసిస్తున్న సబ్జక్టుకు సంబంధించిన ప్రోగ్రామ్‌నుంచి 5 కోర్సులు, ఇతర సబ్జక్టులనుంచి 1 కోర్సు కలిపి మొత్తం 6 కోర్సులను చదవవలసి ఉంటుంది.
2. ప్రతి సెమిస్టర్‌లో విద్యార్థి ప్రవేశం పొందిన ప్రోగ్రామ్‌లో ఆయా శాఖలు 6 కోర్సులను బోధించడం జరుగుతుంది. మొదటి 4 కోర్సులు విద్యార్థులందరూ తప్పనిసరిగా తీసుకోవలసి ఉంటుంది. శాఖ ఆఫర్ చేస్తున్న 5, 6 కోర్సుల నుంచి ఏదైనా ఒక కోర్సును తన అభిరుచిమేరకు ఎంచుకొనే అవకాశం విద్యార్థికి ఉంటుంది. అంటే మొత్తంగా తన సబ్జక్టులో విద్యార్థి ఒక సెమిస్టర్‌లో 5 కోర్సులు తీసుకుంటాడు.
3. 6 వ కోర్సు తన సబ్జక్టుకు సంబంధించి కాకుండా ఇతర శాఖలు అందించే ఏదైనా కోర్సును విద్యార్థి తీసుకోవలసి ఉంటుంది.
4. ఈ విద్యాసంవత్సరంలో ఎం.ఎ., ఎం.పి.ఎ., ప్రోగ్రామ్ లలో ప్రవేశం పొందుతున్న విద్యార్థులందరూ మొదటి సెమిస్టర్‌లో 6 వ కోర్సుగా విశ్వవిద్యాలయంలోని విద్యార్థులందరూ కంప్యూటర్ సెల్ ద్వారా అందించే 'కంప్యూటర్ అప్లికేషన్‌' కోర్సును తీసుకోవలసి ఉంటుంది.
5. రెండవ సెమిస్టర్‌లో 6 వ కోర్సుగా విశ్వవిద్యాలయంలోని విద్యార్థులందరూ భాషలు అనువాద అధ్యయన కేంద్రం ద్వారా అందించే 'కమ్యూనికేషన్ స్కిల్‌' కోర్సును తీసుకోవలసి ఉంటుంది.
6. ప్రతి సెమిస్టర్‌లో విద్యార్థి మూడు కోర్సులు ఒక్కొక్కటి 4 క్రెడిట్‌లవి, రెండు కోర్సులు ఒక్కొక్కటి 3 క్రెడిట్‌లవి, ఒక కోర్సు రెండు క్రెడిట్‌లది కలిపి మొత్తం 20 క్రెడిట్‌లు సంపాదించుకోవలసి ఉంటుంది. సిద్ధాంతం కోర్సుకు ఒక క్రెడిట్‌కు వారంలో ఒక గంట బోధన ఉంటుంది. ప్రాయోగికం కోర్సుకు ఒక క్రెడిట్ వారంలో ఒక గంటన్నర బోధన ఉంటుంది.

# 4. పీఠాలు, శాఖలు, కేంద్రాలు, అధ్యాపక వర్గం

## హైదరాబాదు ప్రాంగణం

### భాషాభివృద్ధి పీఠం

**పీఠాధిపతి ఐ/సి - డా.కె.రత్నశ్రీ** అసోసియేట్ ప్రొఫెసర్

ఎం.ఎ., పిహెచ్.డి

### నిఘంటు నిర్మాణ శాఖ

డా. కె.రత్నశ్రీ. ఎం.ఎ., పిహెచ్.డి. అసోసియేట్ ప్రొఫెసర్, శాఖాధిపతి ఐ/సి

### భాషా శాస్త్ర శాఖ

డా. కె.రత్నశ్రీ. ఎం.ఎ., పిహెచ్.డి. అసోసియేట్ ప్రొఫెసర్, శాఖాధిపతి ఐ/సి

### లలిత కళాపీఠం

**పీఠాధిపతి ఐ/సి – డా.బి.రాధ** అసోసియేట్ ప్రొఫెసర్

ఎం.ఎ., ఎం.ఫిల్., పిహెచ్.డి

### సంగీత శాఖ

డా. బి. రాధ. ఎం.ఎ., ఎం.ఫిల్., పిహెచ్.డి. అసోసియేట్ ప్రొఫెసర్, శాఖాధిపతి

డా. ఓ. విజయ్. ఎం.ఎ., ఎం.ఫిల్. అసిస్టెంట్ ప్రొఫెసర్

### నృత్యశాఖ

డా. కె. రత్నశ్రీ. ఎం.ఎ., పిహెచ్.డి. అసోసియేట్ ప్రొఫెసర్, శాఖాధిపతి

డా. వనజా ఉదయ్. ఎం.ఎ., పిహెచ్.డి. అసోసియేట్ ప్రొఫెసర్

డా.ఎన్. లింగయ్య. ఎం.ఎ., ఎం.ఎ., పిహెచ్.డి. ప్రాజెక్ట్ అసిస్టెంట్ (జానపదకళలశాఖలోపనిచేస్తున్నారు)

డా. విజయపాల్ పాత్‌లోత్. ఎం.ఎ., ఎం.బి.ఎ., ఎం.ఫిల్., పిహెచ్.డి. ప్రాజెక్ట్ అసిస్టెంట్

శ్రీ బి. రామారావు. ఎం.ఎ. టీచింగ్ అసిస్టెంట్ (కాంట్రాక్ట్)

శ్రీమతి జి.ఇందిర టీచింగ్ అసిస్టెంట్ (కాంట్రాక్ట్)

## రంగస్థల కళల శాఖ

| | |
|---|---|
| డా. బి హెచ్. పద్మప్రియ. ఎం.పి.ఎ., పిహెచ్.డి అసోసియేట్ | ప్రొఫెసర్, శాఖాధిపతి |
| ఆచార్య కోట్ల హనుమంతరావు. ఎం.ఎ., ఎం.సి.జె., పిహెచ్.డి. | ప్రొఫెసర్ |
| డా. ఆంథోనీరాజ్, ఎం..ఎ., పిహెచ్.డి. | అసిస్టెంట్ ప్రొఫెసర్ (కాంట్రాక్ట్) |
| శ్రీ వి.వేణుగోపాలాచారి | టీచింగ్ అసిస్టెంట్ (కాంట్రాక్ట్) |

## జానపద కళల శాఖ

| | |
|---|---|
| డా.ఎన్. లింగయ్య. ఎం.ఎ., ఎం.ఎ., పిహెచ్.డి. | ప్రాజెక్టు అసిస్టెంట్, శాఖాధిపతి ఐ/సి |
| డా. గడ్డం వెంకన్న. ఎం.ఎ., ఎం.ఎ.,పిహెచ్.డి. | అసోసియేట్ ప్రొఫెసర్ |
| శ్రీ ఎ.గంగాధర్, ఎం.ఎ. | టీచింగ్ అసిస్టెంట్ (కాంట్రాక్ట్) |
| శ్రీ బి.పుల్లయ్య, ఎం.ఎ. | టీచింగ్ అసిస్టెంట్ (కాంట్రాక్ట్) |

## శిల్పం–చిత్రలేఖన శాఖ

| | |
|---|---|
| డా.ఎం. వెంకటేశం. ఎం.ఎఫ్.ఎ., ఎం.ఫిల్. ,పిహెచ్.డి. | అసిస్టెంట్ ప్రొఫెసర్, శాఖాధిపతి |
| శ్రీ పి.మహేష్, ఎం.ఎఫ్.ఎ. | అసిస్టెంట్ ప్రొఫెసర్ (కాంట్రాక్ట్) |
| శ్రీ జి.వెంకటేశ్వర్లు, ఎం.ఎఫ్.ఎ. | అసిస్టెంట్ ప్రొఫెసర్ (కాంట్రాక్ట్) |
| శ్రీ జి.ఎ స్.పాల్, ఎం.ఎఫ్.ఎ. | అసిస్టెంట్ ప్రొఫెసర్ (కాంట్రాక్ట్) |
| శ్రీ పి.ఇ.సి.సురేష్, ఎం.ఎఫ్.ఎ. | అసిస్టెంట్ ప్రొఫెసర్ (కాంట్రాక్ట్) |
| శ్రీ బి.వి.ఆర్.చారి, ఎం.ఎఫ్.ఎ. | అసిస్టెంట్ ప్రొఫెసర్ (కాంట్రాక్ట్) |

## తెలుగు సాహిత్య శాఖ

| | |
|---|---|
| డా. కె. రత్నశ్రీ. ఎం.ఎ., పిహెచ్.డి. | అసోసియేట్ ప్రొఫెసర్, శాఖాధిపతి ఐ/సి |

## సంస్కృతి–పర్యాటక శాఖ

| | |
|---|---|
| డా. వనజా ఉదయ్. ఎం.ఎ., పిహెచ్.డి. | అసోసియేట్ ప్రొఫెసర్, శాఖాధిపతి ఐ/సి |

## డిపార్ట్ మెంట్ ఆఫ్ డిజైన్

| | |
|---|---|
| ఆచార్య కోట్ల హనుమంతరావు. ఎం.ఎ., ఎం.సి.జె., పిహెచ్.డి. | ప్రొఫెసర్, శాఖాధిపతి ఐ/సి |

# సామాజిక తదితర శాస్త్రాల పీఠం

**పీఠాధిపతి ఐ/సి – డా. బిహెచ్. పద్మప్రియ,**ఎం.పి.ఎ., పిహెచ్.డి. అసోసియేట్ ప్రొఫెసర్

## కమ్యూనికేషన్, జర్నలిజం శాఖ

డా. బిహెచ్. పద్మప్రియ. ఎం.పి.ఎ., పిహెచ్.డి అసోసియేట్ ప్రొఫెసర్, శాఖాధిపతి ఐ/సి

## జ్యోతిష – వాస్తు శాఖ

డా. బిహెచ్. పద్మప్రియ. ఎం.పి.ఎ., పిహెచ్.డి. అసోసియేట్ ప్రొఫెసర్, శాఖాధిపతి ఐ/సి

## డిపార్ట్ మెంట్ ఆఫ్ యోగ

డా. బిహెచ్. పద్మప్రియ. ఎం.పి.ఎ., పిహెచ్.డి అసోసియేట్ ప్రొఫెసర్, శాఖాధిపతి ఐ/సి

## తులనాత్మక అధ్యయన కేంద్రం

డైరెక్టర్ ఐ/సి – డా. కె. రత్నశ్రీ. ఎం.ఎ., పిహెచ్.డి. అసోసియేట్ ప్రొఫెసర్

## భాషలు - అనువాద అధ్యయన కేంద్రం

డైరెక్టర్ ఐ/సి – డా. కె. రత్నశ్రీ. ఎం.ఎ., పిహెచ్.డి. అసోసియేట్ ప్రొఫెసర్

## మండలి వెంకట కృష్ణారావు అంతర్జాతీయ తెలుగు కేంద్రం

డైరెక్టర్ ఐ/సి – డా. బిహెచ్. పద్మప్రియ. ఎం.పి.ఎ., పిహెచ్.డి. అసోసియేట్ ప్రొఫెసర్

డా ||విజయపాల్ పత్‌లోత్, ఎం.ఎ., ఎం.బి.ఏ., ఎం.ఫిల్., పిహెచ్.డి., ప్రాజెక్ట్ అసిస్టెంట్, విద్యాత్మక కార్యక్రమాలు

కో–ఆర్డినేటర్, శ్రీ బి. శ్రీనివాస్ గౌడ్, ఎం.ఎ. ప్రోగ్రాం ఇన్‌ఛార్జ్, సాంస్కృతిక కార్యక్రమాలు

## కొమర్రాజు వెంకట లక్ష్మణరావు విజ్ఞాన సర్వస్వ కేంద్రం

డైరెక్టర్ ఐ/సి – డా. కె. రత్నశ్రీ. ఎం.ఎ., పిహెచ్.డి. అసోసియేట్ ప్రొఫెసర్

# దూరవిద్యా కేంద్రం

డైరెక్టర్ – డా. బిహెచ్. పద్మప్రియ. ఎం.పి.ఎ., పిహెచ్.డి. అసోసియేట్ ప్రొఫెసర్

# ప్రచురణల విభాగం

డైరెక్టర్ ఐ/సి – శ్రీమతి ఎం.వి.ఆదిలక్ష్మి, ఎం.ఏ. డిప్యూటీ రిజిస్ట్రార్

# గ్రంథాలయం

లైబ్రేరియన్ ఐ/సి – శ్రీ పి.రంగారావు, బి.ఏ. లైబ్రరీ అసిస్టెంట్

# పోతన ప్రాంగణం – వరంగల్లు

## జానపద గిరిజన విజ్ఞాన పీఠం

**పీఠాధిపతి –** డా. గడ్డం వెంకన్న. ఎం.ఎ., ఎం.ఎ.,పిహెచ్.డి.. అసోసియేట్ ప్రొఫెసర్

డా. ఎస్.దామోదర్, ఎం.ఎ., పిహెచ్.డి. అసిస్టెంట్ ప్రొఫెసర్ (కాంట్రాక్ట్)

డా. సిహెచ్.రవికుమార్, ఎం.ఎ., పిహెచ్.డి. అసిస్టెంట్ ప్రొఫెసర్ (కాంట్రాక్ట్)

డా. బి.సురేష్, ఎం.ఎ., పిహెచ్.డి. అసిస్టెంట్ ప్రొఫెసర్ (కాంట్రాక్ట్)

శ్రీ ఎ.గోపాలరెడ్డి, ఎం.ఎ. అసిస్టెంట్ ప్రొఫెసర్ (కాంట్రాక్ట్)

## జానపద విజ్ఞాన అధ్యయన శాఖ

డా. గడ్డం వెంకన్న. ఎం.ఎ., ఎం.ఎ.,పిహెచ్.డి. అసోసియేట్ ప్రొఫెసర్, శాఖాధిపతి

## గిరిజన అధ్యయన శాఖ

ఆచార్య భట్టు రమేష్. ఎం.ఎ., ఎం.ఎ., పిహెచ్.డి. ప్రొఫెసర్, శాఖాధిపతి

# 5. అదనపు విభాగాలు నిర్వహిస్తున్న సిబ్బంది

| | | |
|---|---|---|
| **Prof.K.Hanumantha Rao** | : | Controller of Examinations<br>Co-Ordinator, UGC Cell,<br>Director, Skill Development Centre. |
| **Dr.Vanaja Uday** | : | Dean I/c, Academic Affairs<br>Addl.Director, IQAC, Nodal Officer, S.B.I.S.,<br>Nodal Officer, Statistical Cell, Co-Ordinator, RUSA<br>Member Women Grievance Cell,<br>Warden Ladies Hostel. |
| **Dr.B.Radha** | : | Director, IQAC |
| **Dr. Bh. Padmapriya** | : | Convenor, University Research Committee,<br>Chairperson, Women Grievance Cell |
| **Dr.K.Ratnasri** | : | Director, BC Cell, Co-Ordinator, NSS<br>Members, Women Grievance Cell |
| **Dr. M.Venkatesham** | : | Co-Ordinator, Persons with Disabilities |
| **Dr.Oni Vijay** | : | Chief Warden, Hostels |
| **Dr.Vijaypal Pathloth** | : | Director I/c., SC, ST Cell, Director I/c.<br>Students Affairs, Co-Ordinator, Students<br>Grievance Cell, Co-ordinator, International<br>Telugu Centre Academic Affairs. |
| **Smt. M.V.Adilakshmi** | : | Convenor, Women's Grievance Cell |
| **Sri B.Srinivas Goud** | : | PRO I/c.,<br>Co-Ordinator I/c., Computer Cell,<br>In-Charge, Chitravani Studio.<br>Museum In-Charge, Co- Ordinator,<br>International Telugu Centre Programmes. |
| **Dr.B.Namassivaya** | : | Convenor I/c., Dr.Boyi Bheemanna Sahitya Peetham |
| **Sri P.Ranga Rao** | : | Co-ordinator, Shodh Ganga Project |
| **Dr.Anthony Raj** (Contract) | : | Addl. Director, IQAC |
| **Sri G.Venkateswarlu** (Contract) | : | Addl. Director, SC, ST Cell |
| **Sri Glower Steineer Pal** (Contract) | : | Asst. Co-Ordinator, NSS, Technical Co-Ordinator- Museum |
| **Sri P. Mahesh** (Contract) | : | Asst. Co-Ordinator, NSS |

## 6. 2025-26 విద్యా సంపీఠాలు, శాఖల వారీగా ప్రోగ్రామ్స్ కాలవ్యవధి, సీట్లు, ఫీజులు, ప్రవేశ అర్హతల వివరాలు

### భాషాభివృద్ధిపీఠం, బాచుపల్లి ప్రాంగణం:

| క్ర.స. | శాఖ/కోర్సు | కాలవ్యవధి | సీట్లు | | రెగ్యులర్ కోర్సు ఫీజు సంవత్సరానికి | సెల్ఫ్ సపోర్టింగ్ ఫీజు సంవత్సరానికి | ప్రవేశ అర్హతలు |
|---|---|---|---|---|---|---|---|
| | | | రెగ్యులర్ | సెల్ఫ్ సపోర్టింగ్ | | | |
| | | | **భాషాశాస్త్రశాఖ** | | | | |
| 1 | ఎం.ఏ.అనువర్తితభాషాశాస్త్రం | 2 సం.లు 4 సెమిస్టర్లు | 32 | 10 | 12,800 | 16,500 | గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి తెలుగు రెండవ భాషగా బి.ఎ./బి.కాం/బి.ఎస్.సి. డిగ్రీ పాసై ఉండాలి |

### సామాజిక తదితరశాస్త్రాలపీఠం,బాచుపల్లి ప్రాంగణం:

| క్ర.స. | శాఖ/కోర్సు | కాలవ్యవధి | సీట్లు | | రెగ్యులర్ కోర్సు .ఫీజు సం. | సెల్ఫ్ సపోర్టింగ్ ఫీజు సం. | ప్రవేశ అర్హతలు |
|---|---|---|---|---|---|---|---|
| | | | రెగ్యులర్ | సెల్ఫ్ సపోర్టింగ్ | | | |
| | | | **కమ్యూనికేషన్& జర్నలిజంశాఖ** | | | | |
| 1 | ఎం.ఏ. జర్నలిజం & మాస్ కమ్యూనికేషన్ | 2 సం.లు 4 సెమిస్టర్లు | 32 మొత్తం సీట్లలో 10 శాతం సీట్లను వర్కింగ్ జర్నలిస్టులకు అదనంగా కేటాయించడం జరుగుతుంది. | 10 | 12,800 | 24,200 | గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి ఏదైనా డిగ్రీ పాసై ఉండాలి. |

### లలితకళాపీఠం, బాచుపల్లి ప్రాంగణం:

| క్ర.స. | శాఖ/కోర్సు | కాలవ్యవధి | సీట్లు | | రెగ్యులర్ కోర్సు ఫీజు సం. | సెల్ఫ్ సపోర్టింగ్ ఫీజు సం. | ప్రవేశ అర్హతలు |
|---|---|---|---|---|---|---|---|
| | | | రెగ్యులర్ | సెల్ఫ్ సపోర్టింగ్ | | | |
| | | | **శిల్పం, చిత్రలేఖన శాఖ** | | | | |
| 1 | బి.ఎఫ్.ఏ (శిల్పం-చిత్రలేఖనం ప్రింట్ మేకింగ్) | 4 సం.లు 8 సెమిస్టర్లు | 32 | 10 | 35,700 | 45,000 | ఇంటర్మీడియట్ పాసై ఉండాలి |
| 2 | ఎం.ఎఫ్.ఏ (శిల్పం-చిత్రలేఖనం ప్రింట్ మేకింగ్) | 2 సం.లు 4 సెమిస్టర్లు | 32 | 10 | 50,200 | 59,500 | బి.ఎఫ్.ఏ. పాసై ఉండాలి. |

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| **సంగీతశాఖ** | | | | | | | |
| 1 | **ఎం.ఏ.కర్ణాటక సంగీతం** (గాత్రం-మృదంగం-వీణ, వయోలిన్) | 2 సం.లు 4 సెమిస్టర్లు | 32 | - | 12,800 | - | గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి కర్ణాటక సంగీతంలో డిగ్రీ పాసై ఉండాలి. లేదా గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి ఏదైనా డిగ్రీ పాసై ఉండి (అ) ప్రభుత్వ గుర్తింపు పొందిన సంస్థ నుంచి సంగీతంలో (సంబంధిత విషయంలో) డిప్లొమా/ సంగీత విశారాద ఉండాలి. లేదా (ఆ) సంగీతంలో (సంబంధిత విషయంలో) ఆకాశవాణి 'బి' గ్రేడ్ ఆర్టిస్టు అయి ఉండాలి. |
| **నృత్య శాఖ** | | | | | | | |
| 1 | **ఎం.పి.ఏ.నృత్యం** (కూచిపూడి/ఆంధ్రనాట్యం) | 2 సం.లు 4 సెమిస్టర్లు | 32 | - | 12,800 | - | గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి కూచిపూడి నృత్యంలో డిగ్రీ పాసై ఉండాలి. లేదా గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి ఏదైనా డిగ్రీ పాసై ఉండి (అ) ప్రభుత్వ గుర్తింపు పొందిన సంస్థ నుంచి కూచిపూడి నృత్యంలో సర్టిఫికెట్ కోర్సు ఉత్తీర్ణులై ఉండాలి. (ఆ) ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రసిద్ధ నాట్య సంస్థలలో 5 సం.ల ప్రదర్శనానుభవం కలిగి ఉన్నట్లు సర్టిఫికెట్ ఉండాలి<br>లేదా(ఇ) సంబంధిత విషయంలో దూరదర్శన్ 'బి' గ్రేడ్ ఆర్టిస్ట్ అయి ఉండాలి. |
| **రంగస్థలకళల శాఖ** | | | | | | | |
| 1 | **ఎం.పి.ఏ.రంగస్థల కళలు** | 2 సం.లు 4 సెమిస్టర్లు | 32 | - | 12,800 | - | గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి రంగస్థల కళల్లో బి.ఏ. పాసై ఉండాలి.లేదా గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి ఏదైనా డిగ్రీ పాసై ఉండాలి. (అ). ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రసిద్ధ నాట్య, నాటక కళా సంస్థలలో 5 సం.ల అనుభవం ఉన్నట్లు సర్టిఫికెట్ ఉండాలి. లేదా (ఆ) ప్రభుత్వ గుర్తింపు పొందిన సంస్థ నుంచి రంగస్థలకళల్లో ఒక సంవత్సర కాలపరిమితికి తక్కువకాని డిప్లొమా కలిగి ఉండాలి. లేదా (ఇ) సంబంధిత విషయంలో ఆకాశవాణి 'బి' గ్రేడ్ ఆర్టిస్టు అయి ఉండాలి. లేదా (ఈ) దూరదర్శన్ లో రంగస్థల కళల కార్యక్రమాలలో పాల్గొంటూ 5 సం.అనుభవం కలిగి ఉన్నట్లు సర్టిఫికెట్ ఉండాలి. |
| **జానపదకళలశాఖ** | | | | | | | |
| 1 | **ఎం.పి.ఏ.జానపద కళలు** | 2 సం.లు 4 సెమిస్టర్లు | 32 | - | 12,800 | - | గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి తెలుగు రెండవ భాషగా బి.ఎ./బి.కాం./బి.ఎస్.సి/బి.ఎఫ్.ఏ/బి.ఏ (లాంగ్వేజస్) డిగ్రీ పాసై ఉండాలి. |

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| | | | | | | | (అ) ప్రభుత్వ గుర్తింపు పొందిన సంస్థల నుంచి జానపదకళలు, రంగస్థలకళలు, సంగీతం, నృత్యాలలో డిప్లొమా/సర్టిఫికెట్ కలిగి ఉండాలి. లేదా (ఆ)రేడియో/దూరదర్శన్ లలో జానపద సంగీతం/నృత్యం సర్టిఫికెట్ ఉండాలి. |
| **తెలుగు సాహిత్య శాఖ** | | | | | | | |
| 1 | ఎం.ఏ.తెలుగు | 2 సం.లు 4 సెమిస్టర్లు | 32 | 10 | 12,800 | 16,500 | గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి మొదటి, రెండవ సంవత్సరాలలో తెలుగు రెండవ భాషగా బి.ఏ/బి.కాం/బి.ఎస్.సి డిగ్రీ లేదా తెలుగు ఆప్షనల్ గా డిగ్రీ పాసై ఉండాలి. |
| **సంస్కృతి పర్యాటక శాఖ** | | | | | | | |
| 1 | ఎం.ఏ.హిస్టరి, కల్చర్& టూరిజం | 2 సం.లు 4 సెమిస్టర్లు | 32 | 10 | 20,665 | 24,200 | గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి ఏదైనా డిగ్రీ పాసై ఉండాలి. |

## సామాజిక తదితర శాస్త్రాలపీఠం,నాంపల్లి ప్రాంగణం:సాయంకాలం కోర్సులు

| క్ర.స. | శాఖ/కోర్సు | కాలవ్యవధి | సీట్లు | | రెగ్యులర్ కోర్సు ఫీజు సంవత్సరానికి | సెల్ఫ్ సపోర్టింగ్ ఫీజు సంవత్సరానికి | ప్రవేశ అర్హతలు |
|---|---|---|---|---|---|---|---|
| | | | రెగ్యులర్ | సెల్ఫ్ సపోర్టింగ్ | | | |
| **జ్యోతిష–వాస్తుశాఖ** | | | | | | | |
| 1 | ఎం.ఏ.జ్యోతిషం (సాయం కాలం కోర్సు) 3:00 గం.ల నుండి | 2 సం.లు 4 సెమిస్టర్లు | 100 | | 16,500 | | గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి ఏదైనా డిగ్రీ పాసై ఉండాలి. ఇంజనీరింగ్ / MBBS పాసైన వారు కూడా అర్హులు |
| 2 | పిజీ డిప్లొమా ఇన్ జ్యోతిర్వాస్తు | 1 సం.రం | 40 | – | 6,790 | - | గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి ఏదైనా డిగ్రీ పాసై ఉండాలి (జ్యోతిష్యంలో సర్టిఫికెట్ ఉన్న వారకి ప్రాధాన్యం ఉంటుంది). |
| 3 | డిప్లొమా ఇన్ జ్యోతిష్యం | 1 సం.రం | 40 | – | 5,000 | - | విశ్వవిద్యాలయం నిర్వహించే జ్యోతిష్యం సర్టిఫికెట్ ప్రొగ్రాంలో ఉత్తీర్ణత లేదా పదవ తరగతి ఉత్తీర్ణతతో పాటు విశ్వవిద్యాలయం నిర్వహించే సర్టిఫికెట్ కోర్సు స్థాయి సిలబస్ గల అర్హత గల పరీక్షలో ఉత్తీర్ణత కలిగి ఉండాలి. |
| 4 | సర్టిఫికెట్ ఇన్ జ్యోతిషం | 1 సం.రం | 60 | – | 5,000 | - | ఎస్.ఎస్.సి.లేదా తత్సమాన పరీక్షలో ఉత్తీర్ణులైఉండాలి. |
| **యోగ శాఖ** | | | | | | | |
| 1 | పిజీ డిప్లొమా ఇన్ యోగ | 1 సం.రం | 100 | – | 18,550 | – | గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి ఏదైనా డిగ్రీ పాసై ఉండాలి |

## లలితకళాపీఠం, నాంపల్లి ప్రాంగణం, రెగ్యులర్ కోర్సులు

| డిజైన్ శాఖ | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| క్ర.స. | శాఖ/కోర్సు | కాలవ్యవధి | సీట్లు | | రెగ్యులర్ కోర్సు ఫీజు సం. | సెల్ఫ్ సపోర్టింగ్ ఫీజు సం. | ప్రవేశ అర్హతలు |
| | | | రెగ్యులర్ | సెల్ఫ్ సపోర్టింగ్ | | | |
| 1 | బ్యాచులర్ ఆఫ్ డిజైన్ ఇన్ విజువల్ కమ్యూనికేషన్ | 4 సం.లు 8 సెమిస్టర్లు | 32 | 10 | 50,700 | 60,000 | 10+2 పాసై ఉండాలి/ ఇంటర్మీడియట్ పాసై ఉండాలి. |
| 2 | బ్యాచులర్ ఆఫ్ డిజైన్ ఇన్ ఇంటీరియర్ డిజైన్ | 4 సం.లు 8 సెమిస్టర్లు | 32 | 10 | 50,700 | 60,000 | 10+2 పాసై ఉండాలి / ఇంటర్మీడియట్ పాసై ఉండాలి. |
| 3 | **Bachelor of Fashion & Textile Design** | 4 సం.లు 8 సెమిస్టర్లు | 32 | 10 | 50,700 | 60,000 | 10+2 పాసై ఉండాలి / ఇంటర్మీడియట్ పాసై ఉండాలి. |
| 4 | **Certificate in Animation & VFX** | 1 సం.రం 2 సెమిస్టర్లు | – | 20 | – | 18,550 | 10వ తరగతి పాసై ఉండాలి |
| 5 | **Certificate in Photography & Video** | 1 సం.రం 2 సెమిస్టర్లు | – | 20 | – | 18,550 | 10వ తరగతి పాసై ఉండాలి |

## లలితకళాపీఠం, నాంపల్లి ప్రాంగణం:సాయంకాలం కోర్సులు

| క్ర.స. | శాఖ/కోర్సు | కాలవ్యవధి | సీట్లు | | రెగ్యులర్ కోర్సు ఫీజు సం. | సెల్ఫ్ సపోర్టింగ్ ఫీజు సం. | ప్రవేశ అర్హతలు |
|---|---|---|---|---|---|---|---|
| | | | రెగ్యులర్ | సెల్ఫ్ సపోర్టింగ్ | | | |
| సంగీతశాఖ | | | | | | | |
| 1 | డిప్లొమా ఇన్ లలిత సంగీతం | 2 సం.లు | 20 | – | 5,000 | – | పదవ తరగతి పరీక్షలో ఉత్తీర్ణులై 16–60 సం. ల మధ్య వయస్సు కలిగినవారై ఉండాలి. |
| రంగస్థల కళలశాఖ | | | | | | | |
| 1 | పిజీ డిప్లొమా: ఫిల్మ్ డైరక్షన్ (సెల్ఫ్ సపోర్టింగ్) | 1 సంవత్సరం | 40 | – | 49,150 | – | గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి ఏదైనా డిగ్రీ పాసై ఉండాలి. |
| 2 | డిప్లొమా: పద్యనాటకం | 2 సం.లు | 20 | – | 5,000 | – | పదవ తరగతి పాసై ఉండాలి. |
| 3 | డిప్లొమా మిమిక్రి | 1 సంవత్సరం | 20 | – | 5,000 | – | పదవ తరగతి ఉత్తీర్ణులై, తెలుగు, ఇంగ్లీషు భాషల్లో పరిజ్ఞానం కలిగి ఉండాలి. |
| జానపదకళలశాఖ | | | | | | | |
| 1 | డిప్లొమా ఇన్ ఇంద్రజాలం (సెల్ఫ్ సపోర్టింగ్) | 1 సంవత్సరం | 30 | – | 7,460 | – | పదవ తరగతి ఉత్తీర్ణులై ఉండి, సర్టిఫికెట్ కోర్సు ఇన్ మ్యాజిక్ పాసై ఉండాలి. లేదా మూడు సంవత్సరాలు అనుభవం ఉన్నట్లుగా ప్రముఖ రంగస్థల సంస్థల నుండి లేదా వ్యక్తుల నుండి ధ్రువీకరణ పత్రం ఉండాలి. మూడు సంవత్సరాల పేపర్ కటింగ్ / సర్టిఫికెట్ ఉన్న అభ్యర్థులు అర్హులు. |

## జానపద గిరిజన విజ్ఞాన పీఠం వరంగల్ ప్రాంగణం

| క్ర.స. | శాఖ/కోర్సు | కాలవ్యవధి | సీట్లు | | రెగ్యులర్ కోర్సు ఫీజు సం. | సెల్ఫ్ సపోర్టింగ్ ఫీజు సం. | ప్రవేశ అర్హతలు |
|---|---|---|---|---|---|---|---|
| | | | రెగ్యులర్ | సెల్ఫ్ సపోర్టింగ్ | | | |
| 1 | ఎం.ఏ.తెలుగు | 2 సం.లు<br>4 సెమిస్టర్లు | 32 | – | 12,800 | – | గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి మొదటి, రెండవ సంవత్సరాలలో తెలుగు రెండవ భాషగా బి.ఏ/బి.కాం/బి.ఎస్.సి డిగ్రీ లేదా తెలుగు ఆప్షనల్ గా డిగ్రీ పాసై ఉండాలి. |

# 7. ప్రవేశ పద్ధతి

1. పూర్తికాలిక (రెగ్యులర్) ప్రోగ్రాంలలో ప్రవేశం నిమిత్తం ప్రవేశ పరీక్ష నిర్వహించడం జరుగుతుంది. ఈ ప్రవేశ పరీక్షలో 100 మార్కులకు బహుళ ఐచ్ఛిక ప్రశ్నలు (Multiple choice) పరీక్ష ఉంటుంది. కానీ ప్రదర్శనా కళల ప్రోగ్రాంలలో (అంటే లలితకళాపీఠంలోని ప్రోగ్రాంలలో) ప్రవేశ పరీక్ష సిద్ధాంతానికి 50 మార్కులు, ప్రాయోగికానికి 50 మార్కులతో ఉంటుంది.
2. నిర్ణీత సీట్ల సంఖ్య కంటే తక్కువ దరఖాస్తులు వచ్చిన ప్రోగ్రాంలకు మౌఖిక ప్రవేశ పరీక్ష ఆధారంగా మార్కుల ప్రతిపాదిక ఆధారంగా ప్రవేశం కల్పించడం జరుగుతుంది.
3. సాయంకాలం ప్రోగ్రాంలన్నింటికీ మౌఖిక పరీక్ష మార్కుల ఆధారంగా ప్రవేశం కల్పించడం జరుగుతుంది.
4. ప్రవేశ పరీక్షలో వచ్చిన మార్కుల ఆధారంగా ప్రవేశాలు జరుగుతాయి. యు.జి, పి.జీ ప్రోగ్రాంలలో ప్రవేశానికి కనీసం 36 శాతం (ఎస్.సి./ఎస్.టి./వికలాంగ అభ్యర్థులకు 15 శాతం ) మార్కులు పొందిన అభ్యర్థులు అర్హులు. ప్రదర్శన కళల ప్రోగ్రాంలలో సిద్ధాంతం, ప్రాయోగికం పరీక్షల్లో విడివిడిగా కనీస నిర్ణీత అర్హత మార్కులు 18+18 (ఎస్.సి./ఎస్.టి./వికలాంగ అభ్యర్థులకు 7.5+7.5) పొందిన వారే ప్రవేశానికి అర్హులవుతారు.
5. ప్రతి ప్రోగ్రాంలో పదిహేను మంది కంటే తక్కువమంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకొన్నట్లయితే ఆ ప్రోగ్రాం నిర్వహించడం వీలుపడదు. దరఖాస్తు రుసుము వాపసు ఇవ్వబడదు. ప్రతి స్పెసిలైజేషన్ లో కనీసం 5 గురు విద్యార్థులు ఉండాలి. (ఉదా: ఎం.ఎఫ్.ఏ.లో శిల్పం /చిత్రలేఖనం/ప్రింట్ మేకింగ్ లలో 5 గురు విద్యార్థులు ఉన్నట్లయితే ఆ కోర్సును నిర్వహించబడుతుంది.)
6. ఏ విశ్వవిద్యాలయం నుంచైనా ఒక ప్రోగ్రాం పూర్తి చేసిన వారు తిరిగి అదే ప్రోగ్రాంలో ప్రవేశానికి అర్హులుకారు.

# 8. దరఖాస్తు చేసుకునే పద్ధతి

2025–26 విద్యా సంవత్సరానికి సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం నిర్వహించే బి.ఎఫ్.ఏ:–శిల్పం/చిత్రలేఖనం/ప్రింట్ మేకింగ్, ఎం.ఎఫ్.ఏ:–శిల్పం/చిత్రలేఖనం/ప్రింట్ మేకింగ్ , బ్యాచులర్ ఆఫ్ డిజైన్ ఇన్ విజ్యువల్ కమ్యూనికేషన్, బ్యాచులర్ ఆఫ్ డిజైన్ ఇన్ ఇంటీరియర్ డిజైన్, బ్యాచులర్ ఆఫ్ ఫ్యాషన్ & టెక్స్టైల్ డిజైన్, ఎం.ఏ. హిస్టరి, కల్చర్ & టూరిజం, ఎం.ఏ.అనువర్తిత భాషాశాస్త్రం, ఎం.ఏ. కమ్యూనికేషన్ & జర్నలిజం, ఎం.ఏ. జ్యోతిషం, ఎం.ఏ కర్ణాటక సంగీతం, (గాత్రం / మృదంగం/ వీణ/ వయోలిన్), ఎం.పి.ఏ.కూచిపూడి నృత్యం/ ఆంధ్రనాట్యం, ఎం.పి.ఏ. రంగస్థల కళలు, ఎం.పి.ఎ.జానపద కళలు, ఎం.ఏ.తెలుగు (హైదరాబాదు, వరంగల్ ప్రాంగణం ) వివిధ పి.జి.డిప్లొమా, డిప్లొమా, సర్టిఫికెట్ ప్రోగ్రాంలలో ప్రవేశం కోసం ఆన్ లైన్ ద్వారా అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరడమైంది. పూర్తి వివరాలను ఈ వెబ్ సైట్లలో ఉంచడమైంది. www.teluguuniversity.ac.in & www.pstucet.org ఈ వెబ్ సైట్ ద్వారా దరఖాస్తులను సమర్పించాలి.

## ప్రవేశ పరీక్షా కేంద్రాలు

సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం లోని ప్రోగ్రాం లకు ప్రవేశ పరీక్షలను హైదరాబాద్, వరంగల్ ప్రాంగణాలలో నిర్వహించడం జరుగుతుంది.

# 9. 2025-26 విద్యా సం.ఫీజుల వివరాలు

### బి.ఎఫ్.ఏ. (నాలుగు సంవత్సరాలప్రోగ్రాం)

| | మొదటి సం. (2025-26 బ్యాచ్) రూ.లు | రెండవ సం. (2024-25 బ్యాచ్) రూ.లు | మూడవ సం. (2023-24 బ్యాచ్) రూ.లు | నాల్గవ సం. (2022-23 బ్యాచ్) రూ.లు |
|---|---|---|---|---|
| ప్రవేశరుసుం | 200.00 | -- | -- | -- |
| ట్యూషను ఫీజు | 35,000 | 35,000.00 | 35,000.00 | 35,000.00 |
| గ్రంథాలయ డిపాజిట్ | 300.00 | -- | -- | -- |
| మైగ్రేషన్ ఫీజు (ఇతర రాష్ట్రాల నుంచి ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన వారికి మాత్రమే) | 200.00 | -- | -- | -- |
| **మొత్తం రూపాయలు:** | **35,700.00** | **35,000.00** | **35,000.00** | **35,000.00** |

**Self Supporting Fee Rs. 45,000/-**

### Master of Fine Arts (M.F.A) (రెండు సంవత్సరాల ప్రోగ్రాం )

| | మొదటి సంవత్సరం (2025-26 బ్యాచ్)రూ.లు | రెండవ సం. (2024-25 బ్యాచ్)రూ.లు |
|---|---|---|
| ప్రవేశరుసుం | 200.00 | -- |
| ట్యూషను ఫీజు | 49,500.00 | రూ. 49,500.00 |
| గ్రంథాలయ డిపాజిట్ | 300.00 | -- |
| మైగ్రేషన్ ఫీజు | 200.00 | -- |
| **మొత్తం రూపాయలు:** | **50,200.00** | **49,500.00** |

**Self Supporting Fee Rs. 59,500/-**

### ఎం.ఏ. జర్నలిజం & మాస్ కమ్యూనికేషన్ (రెండు సంవత్సరాల ప్రోగ్రాం )

| | మొదటి సంవత్సరం (2025-26 బ్యాచ్) రూ.లు | రెండవ సంవత్సరం (2024-25 బ్యాచ్) రూ.లు |
|---|---|---|
| ప్రవేశరుసుం | 200.00 | -- |
| ట్యూషను ఫీజు | 12,100.00 | 11,000.00 |
| గ్రంథాలయ డిపాజిట్ | 300.00 | -- |
| మైగ్రేషన్ ఫీజు | 200.00 | -- |
| **మొత్తం రూపాయలు:** | **12,800.00** | **11,000.00** |

**Self Supporting Fee Rs. 24,200/-**

### ఎం.ఏ. / ఎం.పి.ఏ. (రెండు సంవత్సరాల ప్రోగ్రాం)

| | మొదటి సంవత్సరం (2025-26 బ్యాచ్) రూ.లు | రెండవ సంవత్సరం (2024-25 బ్యాచ్) రూ.లు |
|---|---|---|
| ప్రవేశరుసుం | 200.00 | -- |
| ట్యూషను ఫీజు | 12,100.00 | 11,000.00 |
| గ్రంథాలయ డిపాజిట్ | 300.00 | -- |
| మైగ్రేషన్ ఫీజు | 200.00 | -- |
| **మొత్తం రూపాయలు:** | **12,800.00** | **11,000.00** |

**Self Supporting Fee Rs. 16,500/-**

### ఎం.ఏ. హిస్టరి, కల్చర్ & టూరిజం (రెండు సంవత్సరాల ప్రోగ్రాం)

| | మొదటి సంవత్సరం (2025-26 బ్యాచ్) రూ.లు | రెండవ సంవత్సరం (2024-25 బ్యాచ్) రూ.లు |
|---|---|---|
| ప్రవేశరుసుం | 200.00 | -- |
| ట్యూషను ఫీజు | 19,965.00 | 18,150.00 |
| గ్రంథాలయ డిపాజిట్ | 300.00 | -- |
| మైగ్రేషన్ ఫీజు | 200.00 | -- |
| **మొత్తం రూపాయలు:** | **20,665.00** | **18,150.00** |

**Self Supporting Fee Rs. 24,200/-**

### Bachelor of Design (నాలుగు సంవత్సరాల ప్రోగ్రాం )

| | మొదటి సం. (2025-26 బ్యాచ్) రూ.లు | రెండవ సం. (2024-25 బ్యాచ్) రూ.లు | మూడవ సం. (2023-24 బ్యాచ్) రూ.లు | నాల్గవ సం. (2022-23బ్యాచ్) రూ.లు |
|---|---|---|---|---|
| ప్రవేశరుసుం | 200.00 | -- | -- | -- |
| ట్యూషను ఫీజు | 50,000 | 50,000.00 | 50,000.00 | 50,000.00 |
| గ్రంథాలయ డిపాజిట్ | 300.00 | -- | -- | -- |
| మైగ్రేషన్ ఫీజు (ఇతర రాష్ట్రాల నుంచి ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన వారికి మాత్రమే) | 200.00 | -- | -- | -- |
| **మొత్తం రూపాయలు:** | **50,700.00** | **50,000.00** | **50,000.00** | **50,000.00** |

**Self Supporting Fee Rs. రూ.60,000/-లు**

**పి.జి. డిప్లొమా ఇన్ యోగ (ఒక సంవత్సరం)**

| | రూ.లు |
|---|---:|
| ప్రవేశరుసుం | 200.00 |
| ట్యూషను ఫీజు | 18,150.00 |
| మైగ్రేషన్ ఫీజు | 200.00 |
| **మొత్తం రూపాయలు:** | **18,550.00** |

**పి.జి. డిప్లొమా ప్రోగ్రాంలు (ఒక సంవత్సరం)**

| | రూ.లు |
|---|---:|
| ప్రవేశరుసుం | 200.00 |
| ట్యూషను ఫీజు | 6,390.00 |
| మైగ్రేషన్ ఫీజు | 200.00 |
| **మొత్తం రూపాయలు:** | **6,790.00** |

**1. సర్టిఫికెట్**
**2. డిప్లొమా**
**3. కళాప్రవేశిక**

} ఒక సంవత్సరం

| | రూ.లు |
|---|---:|
| ప్రవేశరుసుం | 200.00 |
| ట్యూషను ఫీజు | 4,800.00 |
| **మొత్తం రూపాయలు:** | **5,000.00** |

**1. డిప్లొమా**
**2. కళాప్రవేశిక**

} రెండు సంవత్సరాలు

| | మొదటి సంవత్సరం (2025–26 బ్యాచ్) రూ.లు | రెండవ సంవత్సరం (2024–25 బ్యాచ్) రూ.లు |
|---|---:|---:|
| ప్రవేశరుసుం | 200.00 | –– |
| ట్యూషను ఫీజు | 4,800.00 | 4,360.00 |
| **మొత్తం రూపాయలు:** | **5,000.00** | **4,360.00** |

1) పి.జి. డిప్లొమా ఇన్ ఫిల్మ్ డైరెక్షన్ (ఒక సంవత్సరం)

| | రూ.లు |
|---|---|
| ప్రవేశరుసుం | 200.00 |
| ట్యూషను ఫీజు | 48,750.00 |
| మైగ్రేషన్ ఫీజు | 200.00 |
| **మొత్తం రూపాయలు:** | **49,150.00** |

2) డిజైన్ సర్టిఫికెట్ కోర్సులు

| | రూ.లు |
|---|---|
| ప్రవేశరుసుం | 200.00 |
| ట్యూషను ఫీజు | 18,150.00 |
| మైగ్రేషన్ ఫీజు | 200.00 |
| **మొత్తం రూపాయలు:** | **18,550.00** |

3) ఇంద్రజాలం – డిప్లొమా ప్రొగ్రాం (ఒక సంవత్సరం)

| | రూ.లు |
|---|---|
| ప్రవేశరుసుం | 200.00 |
| ట్యూషను ఫీజు | 7,260.00 |
| **మొత్తం రూపాయలు:** | **7,460.00** |

## ఆలస్య రుసుం

రెండు, మూడు, నాలుగవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు నిర్దేశించిన తేదీలోగా ట్యూషన్ ఫీజు మొత్తం ఒకే విడతలో చెల్లించాలి. చెల్లించలేనట్లయితే చెల్లించవలసిన చివరి తేదీ తర్వాత 15 రోజుల లోపల రూ.200/-ల ఆలస్య రుసుముతో ట్యూషన్ ఫీజు చెల్లించవలసి ఉంటుంది. లేని యెడల ప్రవేశం రద్దవుతుంది.

**గమనిక :**

1. విశ్వవిద్యాలయంలో వివిధ కోర్సులను అభ్యసిస్తున్న విద్యార్థులకు విజ్ఞాన విహారయాత్రలకు సంబంధించి విశ్వవిద్యాలయం ఏ విధమైన ఖర్చు భరించదు. ఆయా ప్రొగ్రాంల పాఠ్యాంశాలలో భాగంగా విద్యార్థులు విజ్ఞాన యాత్రలకు వెళ్ళవలసి వచ్చినట్లయితే ఆ ఖర్చులను విద్యార్థులే స్వయంగా భరించుకోవలసి ఉంటుంది.
2. విద్యార్థి తన గుర్తింపు కార్డును పోగొట్టుకొన్నట్లయితే తగిన కారణాలను వివరిస్తూ డూప్లికేట్ గుర్తింపు కార్డు కోరుతూ అభ్యర్థన లేఖతో పాటు రూ.110/-లకు 'రిజిస్ట్రార్' పేరు మీద తీసిన డి.డి.ని జతపరచి సంబంధిత శాఖాధిపతి సిఫారసుతో పీఠాధిపతికి సమర్పించి డూప్లికేటు కార్డు పొందవలసి ఉంటుంది.

# 10. హాజరు శాతం

విశ్వవిద్యాలయంలో పూర్తికాలిక (రెగ్యులర్) ప్రోగ్రాంలలో ప్రవేశించిన అభ్యర్థులు సెమిస్టరు పరీక్షలు రాయడానికి 75శాతం హాజరు విధిగా ఉండాలి. 75 శాతం కన్నా తక్కువ హాజరు ఉన్న అభ్యర్థులు సెమిస్టర్ / సంవత్సరాంత పరీక్షలకు హాజరు కావడానికి అర్హులు కారు. అనారోగ్యరీత్యా మెడికల్ సర్టిఫికెట్‌పై 10 శాతం వరకు హాజరు మినహాయింపు ఉంటుంది. ఇందుకోసం రూ. 500/-లకు (కండొనేషన్ ఫీజు) డి.డి. రూపేణా రిజిస్ట్రార్ పేర తీసి విశ్వవిద్యాలయానికి సమర్పించాలి.

# 11. ఉత్తీర్ణత గ్రేడ్స్ వివరాలు (CBCS)

**1. U.G., P.G. Courses:**

**A) Percentage & Relative Letter Grade**

| Grade | Percentage of Marks |
|---|---|
| **A+** | 75% & above |
| **A** | 65% to 74% |
| **B+** | 60% to 64% |
| **B** | 55% to 59% |
| **C** | 50% to 54% |
| **D** | 40% to 49% |
| **F** | Less than and equal to 39% |

**B) Scale Points & Grades**

| Scale Points | Grades |
|---|---|
| 10 points | A+ |
| 9 points | A |
| 8 points | B+ |
| 7 points | B |
| 6 points | C |
| 5 points | D |
| 0 points | F |

**C) Distribution of Divisions**

| Class | Grade Points (CGPA) |
|---|---|
| I Division with Distinction | 8 to 10 |
| I Division | 6.5 to < 8 |
| II Division | 5.5 to < 6.5 |
| II Division 55% of marks | 6 |
| III Division | 5 to < 5.5 |
| Fail | Below 5 |

**2. డిప్లొమా, సర్టిఫికెట్, కళా ప్రవేశిక కోర్సులు:వార్షిక పరీక్షల విధానం**

35 శాతం నుంచి 50 శాతం లోపల – సామాన్యశ్రేణి

50 శాతం నుంచి 60 శాతం లోపల - ద్వితీయ శ్రేణి

60 శాతం నుంచి 70 శాతం లోపల - ప్రథమ శ్రేణి

70 శాతం అంతకు పైన - విశిష్ట శ్రేణి

# 12. నిలుపుదల (డిటెన్షన్)

బి.ఎఫ్.ఎ., బి.డిజైన్ మరియు పి.జి. ప్రొగ్రాంలలో మొదటి సెమిస్టర్‌లో నిబంధనల మేరకు అన్ని ఫీజులు చెల్లించి, తగిన హాజరు శాతం కలిగి , హాల్ టికెట్లు పొందిన విద్యార్థులెవరైనా అనివార్య కారణాల వల్ల పరీక్షకు హాజరు కానట్లయితే వారు రెండవ సెమిస్టర్ ప్రవేశానికి అర్హులు. అయితే ఆ సంవత్సరం రెండు సెమిస్టర్లలోని మొత్తం పేపర్లలో కనీసం సగం పేపర్లు ఉత్తీర్ణులైనవారు మాత్రమే రెండవ సంవత్సరంలోకి ప్రమోట్ కావడానికి అర్హులు. ఇదే పద్ధతి మూడు , నాలుగు సంవత్సరాలకు కూడా వర్తిస్తుంది. ఏ సంవత్సరంలోనైనా ఆ సంవత్సరంలోని మొత్తం పేపర్లలో సగం పేపర్లు ఉత్తీర్ణులు కాని విద్యార్థులు తదుపరి సంవత్సరానికి ప్రవేశార్హత కోల్పోతారు.

# 13. మెరుగుదల (ఇంప్రూవ్‌మెంట్)

విశ్వవిద్యాలయంలోని వివిధ ప్రొగ్రామ్స్ ఇంప్రూవ్‌మెంట్ పరీక్షలను ఆయా కోర్సుల రెట్టింపు కాలపరిమితిలోగా రాసుకోవడానికి అనుమతించడం జరుగుతుంది. అయితే ఏ సంవత్సరంలోనైనా లేదా సెమిస్టర్‌లోనైనా అన్ని పేపర్లు పాసైన వారు మాత్రమే ఆ తదుపరి వెంటనే జరిగే పరీక్షలలో ఇంప్రూవ్‌మెంట్ రాసుకోవచ్చు. ఆ పిమ్మట ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించడం వీలుపడదు.

## 14. Anti Ragging Committee & Anti Drug Committee

ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు, విశ్వవిద్యాలయంలో Anti Ragging Committee & Anti Drug Committeeలను ఏర్పాటు చేయడమైనది. ఎవరైనా విద్యార్థినీ విద్యార్థులు విశ్వవిద్యాలయంలో ర్యాగింగ్ మరియు డ్రగ్ కు పాల్పడినట్లయితే అట్టి వారు శిక్షార్హులవుతారు. విద్యార్థులు ప్రోగ్రాంలలో చేరినప్పుడు ర్యాగింగ్ మరియు డ్రగ్ లలో పాల్గొనబోమని హామీపత్రాన్ని ఇవ్వవలసి ఉంటుంది.

ర్యాగింగ్ కు సంబంధించిన పలు విషయాలపై అవగాహనకోసం, అఫిడవిట్‌లు సమర్పించడంకోసం విద్యార్థులు జాతీయస్థాయిలోగల మానవవనరుల అభివృద్ధి మంత్రిత్వశాఖవారి వెబ్‌సైటు www.antiragging.in లేదా www.amanmovement.org ను సంప్రదించవచ్చు. అలాగే ర్యాగింగ్ మరియు డ్రగ్ కు సంబంధించి విద్యార్థులకు ఏవైనా ఫిర్యాదులు ఉన్నట్లయితే విశ్వవిద్యాలయ స్థాయిలోగల కింది కమిటీలోని సభ్యులకు తెలియపరచవచ్చు.

1. ఆచార్య భట్టు రమేష్, సీనియర్ – అధ్యక్షులు – 9440356336
2. డా.బిహెచ్.పద్మప్రియ – సభ్యులు – 9246194209
3. డా. వనజా ఉదయ్ – సభ్యులు – 9849062103
4. డా.ఎం.వెంకటేశం – సభ్యులు – 9490424539
5. డా.ఓని విజయ్ – సభ్యులు – 9346834432

## 15. పునఃప్రవేశం (రీ-అడ్మిషన్)

ప్రవేశం పొంది ప్రోగ్రాంలో మధ్యలో ట్రాన్స్ ఫర్ సర్టిఫికెట్ తీసుకునిగాని / తీసుకోకుండా గాని విశ్వవిద్యాలయం వదలి వెళ్ళిన వారు నిబంధనల మేరకు రెండవ / మూడవ / నాల్గవ సంవత్సరంలోకి అర్హత పొంది, కారణాంతరాల వల్ల కంటిన్యూ చేయనట్లయితే కోర్సు కాలపరిమితికి రెట్టింపు కాలపరిమితిలోగా కోర్సు పూర్తి చేసే విధంగా తిరిగి ప్రవేశం కల్పించవచ్చు. (టి.సి. తీసుకొని వెళ్ళినవారు అడ్మిషన్ ఫీజు , ట్యూషన్ ఫీజు , టి.సి. తీసుకోని వారు కేవలం ట్యూషన్ ఫీజు చెల్లించవలసి ఉంటుంది.) యు.జి మరియు పి.జి. ప్రోగ్రాంలు చేసే విద్యార్థులు ప్రథమ సంవత్సరం మధ్యలోనే డిస్‌కంటిన్యూ చేసినట్లయితే ఆ తదుపరి సంవత్సరంలో మాత్రమే, మరల ప్రవేశపరీక్ష లేకుండా ప్రవేశం పొందడానికి అర్హత ఉంటుంది. సంబంధిత ఫీజులు మొత్తం మరల చెల్లించవలసి ఉంటుంది. వారికి ఉపకార వేతనం పొందే అర్హత ప్రభుత్వ నిబంధనలకు లోబడి ఉంటుంది.

# 16. రిజర్వేషన్లు

మహిళలకు మొత్తం సీట్లలో 33 1/3 శాతం సీట్లు కేటాయించడమవుతుంది. ప్రతి క్యాటగిరీలోని మొత్తం సీట్లలో మహిళలకు ఈ కేటాయింపు వర్తిస్తుంది. ఎస్.సి. , ఎస్.టి., బి.సి., వికలాంగులకు ఈ కింద తెలిపిన ప్రకారం సీట్లు కేటాయించడ మవుతుంది.

ఎస్.సి. – 15 శాతం (గ్రూప్ -A. 1%, గ్రూప్ -B. 9% and గ్రూప్ -C. 5%)

ఎస్.టి. – 10 శాతం

బి.సి. – 25 శాతం (గ్రూప్ – ఎ - 7 శాతం, గ్రూప్ – బి - 10 శాతం, గ్రూప్ – సి - 1 శాతం, గ్రూప్ – డి - 7 శాతం)

బి.సి. గ్రూప్ – ఇ (ముస్లింలు) - 4 శాతం (కోర్టు ఉత్తర్వులకు లోబడి)

వికలాంగులకు - 5 శాతం

E.W.S. – 10% (రెగ్యులర్ సీట్లకి అదనంగా)

# 17. అదనపు సీట్లు

విశ్వవిద్యాలయం నిర్వహించే యు.జి మరియు పి.జి. ప్రొగ్రాంలు, పి.జి. డిప్లొమా ప్రొగ్రాంలలో నిర్దేశించిన సీట్లకు అదనంగా 2 సీట్లు ఈ కింద సూచించిన అభ్యర్థులకు యు.జి.సి., ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రాధాన్యతా క్రమంలో కేటాయించడమవుతుంది.

1. మాజీ సైనికుల పిల్లలకు, సైనికుల పిల్లలకు
2. స్పోర్ట్స్ / ఎన్.సి.సి./ ఎన్. ఎస్. ఎస్. సర్టిఫికెట్లు పొందిన వారికి.

పైన సూచించిన కోటాలో సీట్లు పొందగోరేవారు తాము ఏ కేటగిరిలో సీట్లు పొందగోరుతున్నారో దానికి సంబంధించిన పూర్తి వివరాలు దరఖాస్తులో సూచించి , అందుకు సంబంధించిన సర్టిఫికెట్ల నకలు ప్రతులు దరఖాస్తుకు జతపరచాలి.

**గమనిక :** APSCHE వారి లేఖ నం. APSCHE/UM-738/Committ.NI.Quota/Rajbhavan/2006, dt. 9.3.2006 ప్రకారం జాతీయ సమైక్యతా కోటా (National Integration Quota) కింద ఇతర రాష్ట్రాల విద్యార్థులకు విశ్వవిద్యాలయంలోని అన్ని రెగ్యులర్ ప్రొగ్రాం లలో 5 శాతం సీట్లు అదనంగా (Supernumerary Seats) కేటాయించడమవుతుంది. వీరు రెగ్యులర్ ప్రొగ్రాంలకు విద్యార్థులు చెల్లిస్తున్న రేట్ల ప్రకారం ఫీజులు చెల్లించాలి.

# 18. ప్రవాసాంధ్రులకు సీట్ల కేటాయింపు

యు.జి. ప్రోగ్రాంలలో రాష్ట్రేతరాంధ్రులకు రెండు సీట్లు , విదేశాంధ్రులకు రెండు సీట్లు ; పి.జి. ప్రోగ్రాంలలో రాష్ట్రేతరాంధ్రులకు నాలుగు సీట్లు , విదేశాంధ్రులకు నాలుగు సీట్లు సూపర్ న్యూమరరీ కోటా కింద కేటాయించబడతాయి.

అండర్ గ్రాడ్యుయేషన్ ప్రోగ్రాంలలో చేరిన విద్యార్థులకు నెలకు రూ. 400/-ల చొప్పున, పి.జి. కోర్సుల్లో చేరిన విద్యార్థులకు నెలకు రూ. 500/-ల చొప్పున స్టయిఫండ్ చెల్లించడం జరుగుతుంది. విదేశాంధ్ర విద్యార్థుల ప్రవేశం విషయంలో ఆయా దేశాల ప్రభుత్వాలు స్పాన్సర్ చేయాల్సి ఉంటుంది.

# 19. ఉపకార వేతనాలు

విశ్వవిద్యాలయంలోని పూర్తికాలిక యు.జి., పి.జి. & పిహెచ్.డి. ప్రోగ్రాంలలోని బి.సి., ఎస్.సి., ఎస్.టి. అభ్యర్థులకు ప్రభుత్వ సాంఘిక సంక్షేమ శాఖ స్కాలర్‌షిప్‌లు మంజూరు చేసే అవకాశం ఉంది. విశ్వవిద్యాలయంలోని పూర్తికాలిక ప్రోగ్రాంలలో సెల్ఫ్ సపోర్టింట్ సీట్లలో ప్రవేశం పొందిన బి.సి., ఎస్.సి., ఎస్.టి. అభ్యర్థులకు ప్రభుత్వ సాంఘిక సంక్షేమ శాఖ స్కాలర్‌షిప్‌లు మంజూరు కోసం దరఖాస్తు చేసుకోవలసివుంటుంది. దరఖాస్తు చేసుకున్న వారికి కొంత మొత్తాన్ని మంజూరు చేసే అవకాశం ఉంటుంది.

1. ఎస్.సి., ఎస్.టి., అభ్యర్థులకు – (తల్లిదండ్రుల, సంరక్షకుల సంవత్సరాదాయం రాష్ట్ర ప్రభుత్వం నియమనిబంధనల మేరకు) కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు ప్రవేశ సమయంలో సమర్పించిన మీదట బి.ఎఫ్.ఎ./ ఎం.ఎఫ్.ఎ/ఎం.ఎ. హిస్టరి, కల్చర్ & టూరిజం / ఎం.ఎ/ ఎం.పి.ఎ./ఎం.సి.జె./ ఎం.ఫిల్/ పిహెచ్.డి. ప్రోగ్రాంలలో ప్రవేశం పొందిన అభ్యర్థులకు – పూర్తి ట్యూషను ఫీజు , స్పెషల్ ఫీజుల్లో మినహాయింపు ఉంటుంది. సంబంధిత ధ్రువీకరణ పత్రాలు సమర్పించని వారు పూర్తి ఫీజు చెల్లించి (వాపసు చేయడం వీలుపడదు) ప్రవేశం పొందాలి. ఒకసారి చెల్లించిన ఫీజు ఎట్టి పరిస్థితుల్లోనూ వాపసు చేయడం వీలుపడదు. ఎస్.సి. , ఎస్.టి., బి.సి., ఇ.బి.సి. విద్యార్థులు స్కాలర్‌షిప్ కోసం దరఖాస్తు చేసుకొన్నవారికి మాత్రమే ట్యూషన్ ఫీజు మంజూరయ్యే అవకాశం ఉంటుంది. అలా దరఖాస్తు చేసుకోని వారు ట్యూషన్ ఫీజు చెల్లించవలసి ఉంటుంది.

2. ఆర్థికంగా వెనుకబడిన తరగతులకు చెందిన విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ఇ.పి.పి. స్కాలర్‌షిప్ మంజూరు చేసినట్లయితే మొదటిసారి బి.ఎఫ్. ఏ/ ఎం.వి.ఏ/ఎం.ఏ. హిస్టరి, కల్చర్ & టూరిజం / ఎం.ఏ./ ఎం.పి.ఏ./ఎంఏ..సి.జె/ ప్రోగ్రాంలలో చేరే విద్యార్థులకు మాత్రమే ఇ.పి.పి. స్కాలర్‌షిప్ ఇవ్వడం జరుగుతుంది. ఇతర విశ్వవిద్యాలయాల్లో ఇదివరకే గ్రాడ్యుయేట్ / పి.జి. ప్రోగ్రాంలు పూర్తి చేసి మరలా సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం నిర్వహించే అదే స్థాయి గ్రాడ్యుయేట్ /పి.జి. ప్రోగ్రాంలలో

ప్రవేశించే విద్యార్థులకు ఇ.పి.పి. ఉపకార వేతనాలు మంజూరు చేయడం జరగదు. ఇతర కళాశాలల్లో గ్రాడ్యుయేట్ / పోస్టు గ్రాడ్యుయేట్ ప్రోగ్రాంలు మధ్యలో వదిలేసి సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయంలో తత్సమాన కోర్సులో చేరిన విద్యార్థులు గతంలోని ప్రోగ్రాంలకు వారు స్కాలర్‌షిప్ పొందలేదని సంబంధిత కళాశాల ప్రిన్సిపాల్ నుంచి సర్టిఫికెట్ పొంది , దానిని విశ్వవిద్యాలయానికి సమర్పించాలి. అలా సమర్పించని విద్యార్థులకు స్కాలర్‌షిప్ మంజూరు కాదు.

3. రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం అభ్యర్థుల వయోపరిమితికి లోబడి స్కాలర్‌షిప్ మంజూరు చేయడం జరుగుతుంది.

# 20. యూనివర్సిటీ రీసెర్చి ఫెలోషిప్ (URF)

ఏ విధమైన స్కాలర్ షిప్ రాని పిహెచ్.డి. అభ్యర్థులకు శాఖకు నలుగురు చొప్పున మెరిట్ ఆధారంగా ఎంపిక చేసి వారికి నెలకు 2500 రూపాయలు చొప్పున ఫెలోషిప్ గానూ, సంవత్సరానికి 1500 రూపాయలు కంటింజెన్సీ గ్రాంటుగానూ విశ్వవిద్యాలయం మంజూరు చేస్తుంది. అయితే వారు మరే ఇతర స్కాలర్ షిప్స్ లను పొందకూడదు.

ప్రోగ్రాంలో చేరిన తేది నుండి పిహెచ్.డి. విద్యార్థులకు 36 నెలల కాలానికి మాత్రమే విశ్వవిద్యాలయం ఫెలోషిప్ లు మంజూరు అవుతాయి. పిహెచ్.డి.లో చేరాక మొదటి ప్రి–పిహెచ్.డి. కోర్సు పరీక్ష రాయకపోతే, చివరి పరీక్ష రాసిన నెలతో ఫెయిల్ అయినా (ఫలితాలు ప్రకటించిన నెలలో) స్కాలర్ షిప్ ఆగిపోతుంది.

# 21. విద్యార్థి వసతి గృహాలు (హాస్టళ్ళు)

**బాచుపల్లి, హైదరాబాదు ప్రాంగణంలో యు.జి., పి.జి, పిహెచ్.డి ప్రోగ్రాంలలో చేరే విద్యార్థులకు బాచుపల్లి హాస్టల్లో మాత్రమే వసతి సౌకర్యం కల్పించబడుతుంది** ఈ హాస్టళ్ళలో పరిమిత సంఖ్యలో మాత్రమే అభ్యర్థులకు వసతి కల్పించడం జరుగుతుంది. ప్రోగ్రాంలలో ప్రవేశం పొందిన ప్రతి అభ్యర్థికి హాస్టల్ వసతి కల్పించడం వీలుపడదు. **మొదటిసారి యు.జి., పి.జి, పిహెచ్.డి ప్రోగ్రాయలో చేరే విద్యార్థులకు మాత్రమే వసతి సౌకర్యం కల్పించబడుతుంది.** అంశకాలిక ప్రోగ్రాం లు / సాయంకాల ప్రోగ్రాంలు / పేమెంట్ సీట్ల లో చేరే విద్యార్థులకు , విద్యార్థినులకు హాస్టల్ సౌకర్యం గానీ, బస్‌పాస్ సౌకర్యం గానీ ఉండదు. ఉద్యోగం చేస్తున్న విద్యార్థులకు, సెల్ఫ్ సపోర్టింగ్ సీట్లలో ప్రవేశం పొందిన విద్యార్థులకు హాస్టల్ సౌకర్యం ఉండదు.

ప్రతి విద్యా సంవత్సరం ఆరంభం నుంచి ఆ విద్యాసంవత్సరం వార్షిక పరీక్షలు అయిపోయేవరకు మాత్రమే హాస్టల్ వసతి ఉంటుంది. **2, 4వ సెమిస్టర్ పరీక్షలు అయిపోయిన తరువాత తదుపరివిద్యాసంవత్సరం ఆరంభం తేదీ వరకు హాస్టల్ మూసి వేయడమవుతుంది** . విద్యార్థులకు మంజూరయ్యే ఉపకార వేతనం కంటే మెస్‌బిల్లు అధికం అయినట్లయితే అదనంగా అయిన మెస్‌బిల్లును విద్యార్థులు చెల్లించవలసి ఉంటుంది. ఆయా నెలల్లో మెస్‌బిల్లు వివరాలు నోటీసు బోర్డులో ఉంచడమౌతుంది. వారు వారంలోపుగా బిల్లు చెల్లించవలసి ఉంటుంది. అలా చెల్లించని

వారికి హాస్టలు సౌకర్యం రద్దుచేయడమౌతుంది. ప్రతి నెల తరగతులకు 75శాతం కన్నా తక్కువ హాజరైన అభ్యర్థులకు హాస్టలు సౌకర్యం, ఉపకార వేతనాలు రద్దవుతాయి. గత సంవత్సరంలో స్కాలర్‌షిప్ ద్వారా మంజూరైన మొత్తం పోగా మిగిలిన బకాయిలు చెల్లించిన విద్యార్థులకు మాత్రమే తదుపరి సంవత్సరంలో హాస్టల్ వసతి కల్పించడమవుతుంది. పూర్తి బకాయిలు చెల్లించని విద్యార్థులకు ఎట్టి పరిస్థితుల్లోనూ విశ్వవిద్యాలయం ఎటువంటి సర్టిఫికెట్‌లను జారీచేయదు.

**గమనిక :**

1. విశ్వవిద్యాలయ హాస్ట ళ్లను విశ్వవిద్యాలయం నూతన ప్రాంగణం బాచుపల్లికి తరలించడమైంది. హాస్టల్ అడ్మిషన్స్ పొందే విద్యార్థులందరూ బాచుపల్లి హాస్టల్‌లోనే వసతి పొందవలసి ఉంటుంది.
2. ఏ సమయంలోనైనా హాస్టల్ నిర్వహించలేని పరిస్థితులు ఏర్పడితే హాస్టలు మూసి వేసే హక్కు విశ్వవిద్యాలయానికి ఉన్నది. హాస్టల్‌లో నివసించే విద్యార్థులు నిబంధనలకు అనుగుణంగా క్రమశిక్షణను పాటించవలసి ఉంటుంది. లేనట్లయితే అటువంటి వారిని హాస్టలు నుంచి తొలిగించే అధికారం విశ్వవిద్యాలయానికి ఉన్నది.
3. శీతాకాలం సెలవుల్లో, వేసవి సెలవుల్లో విశ్వవిద్యాలయం హాస్టల్ మూసి ఉంచుతారు. శీతాకాలం సెలవుల్లో మెస్ సౌకర్యం ఉండదు. వేసవి సెలవుల్లో అంటే మే, జూన్ నెలల్లో హాస్టల్ ను మూసివేయడమవుతుంది. నీరు, విద్యుత్ సరఫరా వంటి ఇతర సౌకర్యాలను ఆపివేయడమవుతుంది. వేసవి సెలవుల్లో హాస్టల్ సిబ్బందికి సెలవులు కల్పించడమేకాక, హాస్టల్ లో రిపేర్లు చేపట్టడం జరుగుతుంది. కాబట్టి విద్యార్థులు విధిగా హాస్టల్ ఖాళీచేయవలసివుంటుంది.
4. విశ్వవిద్యాలయం హాస్టల్స్ , విశ్వవిద్యాలయం గోడలపై మరియు తలుపులపై విద్యార్థులు ఎటువంటి వాల్‌పోస్టర్లను అతికించరాదు. నోటీసు బోర్డులపై మాత్రమే అతికించవచ్చు. విద్యార్థులు హాస్టల్‌లో కిరోసిన్/గ్యాస్/ఎలక్ట్రికల్ స్టౌలను ఉపయోగించరాదు మరియు ఇతర విద్యార్థులను రూములలో నికి అనుమతించరాదు. ఇటువంటి వారికి హాస్టల్ వసతిని మరియు అడ్మిషన్‌ను రద్దుచేయడం జరుగుతుంది.
5. విద్యార్థులందరు మైనారిటీ తీరినవారే (18 ఏళ్ళు దాటినవారే) కనుక వారి అనారోగ్య సమస్యల పట్ల, వైద్య ఖర్చుల పట్ల వారిదే సొంత బాధ్యత తప్ప విశ్వవిద్యాలయం ఎలాంటి బాధ్యత వహించదు.
6. **బాచుపల్లి ప్రాంగణంలోనే విద్యార్థులు మరియు విద్యార్థినిలకు హాస్టల్స్ వసతి సౌకర్యం ఉంటుంది.**
7. **విశ్వవిద్యాలయ హాస్టల్స్ లో వసతి పొందుతున్న విద్యార్థిని విద్యార్థులకు తప్పనిసరిగా ప్రతి నెల 30/31 రోజులకు (కామన్ బిల్లు) మెస్ బిల్లు వేయడం జరుగుతుంది. అనారోగ్యకారణాలరీత్యా హాస్టల్ /మెస్ సదుపాయం వినియోగించుకోలేని విద్యార్థిని, విద్యార్థులు మెడికల్ సర్టిఫికెట్ ను సంబంధిత పీఠాధిపతి/శాఖాధిపతి ధ్రువీకరణతో హాస్టల్ చీఫ్ వార్డెన్ కు సకాలంలో అందజేసిన పక్షంలో సదరు విద్యార్థిని, విద్యార్థులకు నెలలో 7 రోజులకు మాత్రమే మెస్ బిల్లు నుండి మినహాయింపు కల్పించడం జరుగుతుంది. సదరు సమాచారాన్ని ముందుగా చీఫ్ వార్డెన్ /వార్డెన్/కేర్ టేకర్ కు తెలియజేయవలసివుంటుంది.**

# 22. విశ్వవిద్యాలయ గ్రంథాలయం

సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం కేంద్ర గ్రంథాలయం హైదరాబాదులోని బాచుపల్లి ప్రాంగణంలో ఉంది. అలాగే వరంగల్ ప్రాంగణంలో జానపద గిరిజన విజ్ఞానపీఠం వారి గ్రంథాలయం ఉంది.

గ్రంథాలయ నిబంధనల మేరకు ఆయా ప్రోగ్రాంలలో చేరిన పరిశోధక విద్యార్థులకు 5 టికెట్లను, పి.జి. విద్యార్థులకు నాలుగు టికెట్లను, ఇతర విద్యార్థులకు మూడు టికెట్లను గ్రంథాలయం జారీచేస్తుంది. విద్యార్థుల కోర్సు పూర్తయి సిద్ధాంత గ్రంథ ప్రతులు సమర్పిస్తున్నప్పుడు గానీ, గ్రంథాలయ ధరావత్తు వాపసు తీసుకోవాలనుకున్నప్పుడు గానీ తప్పనిసరిగా గ్రంథాలయం నుంచి నోడ్యూస్ సర్టిఫికెట్‌ను పొందాలి. గ్రంథాలయం నుంచి తీసుకున్న పుస్తకాలను గడువు తేదీ లోపల గ్రంథాలయానికి వాపసు చేయాలి లేదా గడువు పొడిగించుకోవాలి. గడువు తేదీ దాటితే గ్రంథాలయ నిబంధనల మేరకు అపరాధ రుసుము వసూలు చేయడమవుతుంది. అంశకాలిక అభ్యర్థులకు గ్రంథాలయ టిక్కెట్లు జారీచేయడం జరగదు. కాని వారు పరిశోధన విషయమై గ్రంథాలయాన్ని సందర్శించవచ్చు.

**పనివేళలు:**

కేంద్ర గ్రంథాలయం ప్రతి రోజు ఉదయం 8.00 గంటల నుంచి రాత్రి 8.00 గంటల వరకు పనిచేస్తుంది. సెలవు రోజులలో (రెండవ శనివారం, ఆదివారం) ఉదయం 8.00 గంటల నుంచి మధ్యాహ్నం 2.00 గంటల వరకు పనిచేస్తుంది.

**పఠన సామగ్రి:**

తెలుగు భాష , సాహిత్యం, లలితకళలు, జ్యోతిషం, జర్నలిజం మొదలైన విషయాలపై గ్రంథాలయంలో విలువైన గ్రంథాలు ఉన్నాయి. అలాగే కృష్ణాపత్రిక , భారతి, కళ, నాట్యకళ వంటి పాత పత్రికలు, ఇతర ప్రత్యేక సంచికలు అపురూపమైన అనేక గ్రంథాలు పరిశోధకులకు ఎంతగానో ఉపయోగపడేవి లభ్యమవుతున్నాయి.

**ప్రత్యేక సంకలనాలుః**

కేంద్ర గ్రంథాలయంలో 28 అరుదైన తాళ పత్ర గ్రంథాలుండడం విశేషం. వీటికి తోడుగా మెకంజీ కైఫీయత్తులు, బ్రౌన్ లేఖల సంపుటాలు గ్రంథాలయానికి ఉన్న అపూర్వ సంపదగా పేర్కొనవచ్చు. అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభిలేఖాగారం (ఆర్కైవ్స్) వారి సహకారంతో కృష్ణాపత్రికల మైక్రోఫిల్మ్‌ను , నెహ్రూ మెమోరియల్ మ్యూజియం అండ్ లైబ్రరీ (న్యూఢిల్లీ) వారి నుంచి ఆంధ్రపత్రిక మైక్రోఫిల్మ్‌ను ( ఏప్రిల్ 1914 నుంచి డిసెంబర్, 1940 వరకు) సేకరించి భద్రపరచడం మరో విశేషం.

**అధునాతన సామగ్రి:**

మైక్రోఫిల్మ్‌ను ఉపయోగించుకోవడానికి వీలుగా మైక్రోఫిల్మ్ రీడర్ సౌకర్యం ఉంది. అలాగే, చదువరులు తమకు అవసరమనిపించే పత్రాలను, నిర్ణీత రుసుం చెల్లించి, జిరాక్స్ చేయించుకునేందుకుగాను జిరాక్స్ యంత్రాన్ని సమకూర్చటమైంది.

**కంప్యూటరీకరణ :**

కేంద్ర గ్రంథాలయాన్ని కంప్యూటరీకరణ చేయటానికి ఇన్‌ఫ్లిబ్‌నెట్ వారి సహాయంతో తొమ్మిది కంప్యూటర్లను సమకూర్చటం జరిగింది. అలాగే, ఇంటర్నెట్ సౌకర్యం కూడా ఉంది. ప్రస్తుతం గ్రంథాలయంలోని పుస్తకాలకు డేటాబేస్ తయారుచేయటం పూర్తయింది. భవిష్యత్తులో గ్రంథాలయ కార్యకలాపాలనన్నింటిని కంప్యూటర్ల ద్వారానే నిర్వహించడానికి ప్రయత్నం జరుగుతున్నది.

**గమనిక:**

విశ్వవిద్యాలయంలో ప్రవేశం పొందిన విద్యార్థులు గ్రంథాలయం గురించి విపులంగా తెలుసుకోవడానికి '**సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం గ్రంథాలయం – ఓ పరిచయం** ' అనే కరదీపికను గ్రంథాలయం నుంచి ఉచితంగా పొందవచ్చును.